క్లుప్తంగా

ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

సిరికొండ: దివ్యాంగులు సహాయ ఉపకరణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కేఆర్ మనోహర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ దివ్యాం సంక్షేమ శాఖ ద్వారా ఒక లబ్ధిదారుడికి ఒక సహాయ ఉపకరణం మాత్రమే మంజూరవుతుందని తెలిపారు. కావున దరఖాస్తుదారుడు అవసరాన్ని బట్టి తగిన సహాయ ఉపకరణం కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 7నుంచి 18 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లిలో బుయ్య వెన్నెల, జైడి గంగారెడ్డి, వివేక్‌నగర్ తండాలో బానవత్ శ్రీనివాస్, కేశ్‌పల్లి తండాలో బాదవత్ నవీన్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శనివారం పరామర్శించారు. నాయకులు మునిపల్లి సాయరెడ్డి, శేఖర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, నరేష్, చిన్నారెడ్డి, నర్సారెడ్డి, చిన్న సాయరెడ్డి, బాలకిషన్, గోర్త రాజేందర్, కిషన్‌నాయక్, నాయకులు వినోద్, మద్దుల రమేష్, జితేందర్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్, వసంత్‌రావు పాల్గొన్నారు.

పెన్షన్ సౌకర్యం కల్పించాలి



సుభాష్‌నగర్: విద్యుత్‌శాఖలో ఫిబ్రవరి 1, 1999 నుంచి ఆగస్టు 31, 2004 వరకు నియామకమైన ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వలే పెన్షన్ సౌకర్యం కల్పించాలని టీజీఎస్‌పీడీసీఎల్ కంపెనీ ఐఎన్‌టీయూసీ (327 యూనియన్) వర్కింగ్ ప్రెసిడెంట్ పూదరి గంగాధర్ కోరారు. ఈమేరకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని క్యాంపు కార్యాలయంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ.. డిచ్‌పల్లి డివిజన్ ఉద్యోగులు, సిబ్బంది విభజన ప్రక్రియ త్వరగా పూర్తి చేసే అంశంపై చర్చించామని తెలిపారు. సమస్యలపై ఉన్నతాధికారులు, ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చినట్లు తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, ప్రతినిధులు ఎడ్ల నాగరాజు, అంజయ్య, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ నుంచి యాదగిరిగుట్ట-స్వర్ణగిరికి ప్రత్యేక బస్సు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఆర్టీసీ డిపో నుంచి భక్తుల సౌకర్యార్థం యాదగిరిగుట్ట, స్వర్ణగిరి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రవికుమార్ శనివారం తెలిపారు. ఈనెల 27న యాత్రకు 36 సీట్ల సామర్థ్యం గల ప్రత్యేక బస్సు బయలుదేరుతుందన్నారు. ఈ బస్సు ఉదయం 6:00 గంటలకు ఆర్మూర్ డిపో నుంచి ప్రారంభమై తిరిగి రాత్రి 10:00 గంటలకు ఆర్మూర్‌కు చేరుకుంటుంది. ఒక్కరికి ఛార్జీ రూ.1500 ఉంటుందన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్మూర్, పరిసర ప్రాంత భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించాలి

రుద్రూర్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచా రం కల్పించాలని జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ కో-కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం 11ఏళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా రుద్రూర్ బీజేపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యశాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోదీ ప్రభుత్వం11 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నదన్నారు. నాయకులు ఆలపాటి హరికృష్ణ, ప్రశాంత్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, ఎముల గజేందర్, వినోద్ కుమార్, శివప్రసాద్, సాయిప్రసాద్, రాజేష్, శంకర్, అనిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బోధన్ ఆస్పత్రి తనిఖీ



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని శనివారం కాయకల్ప బృందం సందర్శించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను పరిశీలించి, రోగులకు అందిస్తున్న సేవలను వారు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నివేదికను ఉన్నత అధికారులకు అందజేస్తామని వెల్లడించారు. బృందప్రతినిధులు వినయ్‌కుమార్, మరియ, మెగావత్, ఆస్పత్రి సూపరింటెండెంట్ రాహుల్, ఆర్ఎంవో రహీం ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్



నగరంలోని ఈద్గాల వద్ద బందోబస్తును పర్యవేక్షిస్తున్న సీపీ పోతరాజు సాయిచైతన్య



నగరంలోని ఖిల్లా ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో శనివారం బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు పండుగ ప్రాముఖ్యతను వివరించారు. బక్రీద్ పండుగ త్యాగాలకు ప్రతీక అన్నారు. అనంతరం ఒకరినొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే పలువురు నాయకులు ఈద్గాల వద్దకు చేరుకొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ఈద్గాలు, మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాట్లను సీపీ పోతరాజు సాయిచైతన్య పర్యవేక్షించారు. నగరంలోని శాంతినగర్ ఈద్గా, బోధన్‌లోని నర్సి రోడ్డు ఈద్గాలను పరిశీలించారు. ఏసీపీలు రాజా వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, రవీందర్ సిబ్బంది ఉన్నారు.



డిచ్‌పల్లిలో బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు..



కొండాపూర్‌లో..



జక్రాన్‌పల్లిలో..



ఇందల్వాయిలో..



మోపాల్‌లో..

ప్రజలను చైతన్యపర్చేలా కవితలు ఉండాలి



కర్మజీవి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, కవులు, ప్రముఖులు

సుభాష్‌నగర్ : ప్రజలను చైతన్యవంతులను చేసేవిధంగా కవులు కవిత్వాలను రాయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సూచించారు. నగరంలోని మార్కండేయ కల్యాణ మండపంలో శనివారం కవి ఇప్పకాయల సుదర్శన్ రచించిన కర్మజీవి కవితా సంపుటిని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్మజీవి అనే కవితా సంకలనం ద్వారా భారతీయ సాంస్కృతిక మూలాలను కవితామయం చేసిన సుదర్శన్ అభినందనీయులని అన్నారు. గాయకులు సిర్ప లింగం ఆలపించిన సామాజిక గీతాలు అందరినీ అలరించాయి.

కవులు గణపతి అశోక్ శర్మ, కాసర్ల నరేష్‌రావు, వీపీ చందన్‌రావు, శ్రీమన్నారాయణ, పద్మశాలి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెంట దత్తాద్రి, చౌకి భూమేశ్వర్, కోశాధికారి మోర సాయిలు, దత్తోపాసకులు ఇప్పకాయల హరిదాసు తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో దేశం అభివృద్ధి



జక్రాన్‌పల్లి: ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలనలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని బీజేపీ మండల అధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్ అన్నారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో శనివారం '11ఏళ్ల మోదీ ప్రభుత్వం-సంకల్పం సాకారం' అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ నాయకత్వంలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. ఇటీవల బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లోలం జగదీశ్వర్‌ను సత్కరించారు. నాయకులు కుంట శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, సాయిలు, నరేందర్‌రెడ్డి, విక్రమ్, సంతోష్, భూమేష్, కార్తీక్, విజయ్,దత్తుగౌడ్ ఉన్నారు.

ఆదమరిస్తే.. అంతే..

మోపాల్: మండలంలోని బోర్గాం(పి) నుంచి మంచిప్ప వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి ప్రమాదకరంగా ఉంది. తాడెం వద్దనున్న నిజాంసాగర్ కెనాల్ బ్రిడ్జికి ఇరువైపులా రెయిలింగ్ కూలిపోయింది. నెలలు గడుస్తున్నా అధికారులు మాత్రం మరమ్మతులు చేపట్టడం లేదు. నిత్యం వేల సంఖ్యలో వాహనదారులు ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



చెత్తను తొలగించండి..



ధర్పల్లి: ధర్పల్లి బైపాస్ చౌరస్తా వద్ద చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో పరిసరాల్లో దుర్వాసన రావడంతోపాటు పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. అయినా గ్రామ పంచాయతీ అధికారులు పరిసరాలను శుభ్రం చేయించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీపీ అధికారులు స్పందించి బైపాస్ చౌరస్తా వద్ద చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

టీయూసీఐ మహాసభలను జయప్రదం చేయండి

నిజామాబాద్ సిటీ: ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. జిల్లాకేంద్రంలోని కోటగల్లి ఎన్ఆర్ భవన్‌లో శనివారం వారు సమావేశం నిర్వహించి మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ మాట్లాడుతూ.. ఈనెల 21, 22 తేదీల్లో నిజామాబాద్ జిల్లాకేంద్రంలో రాష్ట్ర ప్రథమ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు భారీ ర్యాలీ, రెండోరోజు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభలకు జాతీయ నాయకులు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారన్నారు. మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చిస్తామని, గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్ పోరాటాల రూపకల్పన చేసుకుంటామన్నారు. జిల్లా అధ్యక్షుడు నరేందర్, జిల్లా కార్యదర్శి ముస్కె సుధాకర్, నాయకులు రాజేశ్వర్, మల్లేష్, సాయన్న, కిరణ్ నాయకులు చరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ధర్పల్లి: మండలంలోని గోవింద్ పల్లి గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు శనివారం కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి చెక్కులను అందజేసినట్లు నాయకులు పేర్కొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి



నిజామాబాద్‌నాగారం: ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ అలుగుబిల్లి నర్సిరెడ్డి అన్నారు. నగరంలో శనివారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొని, సమాజంలో ఉన్న టువంటి రుగ్మతలకు వ్యతిరేకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడులను ప్రభుత్వ ఆస్పత్రులను పటిష్టపరచాలన్నారు.జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవీఎల్ నారాయణ, నాయకులు హమీదుద్దీన్, సాంబశివరావు, సిర్ప లింగయ్య, రాధాకిషన్, బాబాగౌడ్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత అందజేత



సుభాష్‌నగర్: మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ శనివారం అమెరికాలోని న్యూజెర్సీ, న్యూయార్క్ వాసవి ఆర్గనైజేషన్ మీడియా చైర్మన్, రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధి పెద్ది సంతోష్‌కు భగవద్గీతను అందజేశారు. అమెరికాలో సైతం భగవద్గీతను యువతరానికి అందేలా కృషి చేయాలని మంచాల జ్ఞానేందర్ కోరారు. అమెరికాలోని ప్రతి తెలుగు వారి ఇంట్లో భగవద్గీత ఉండేలా కార్యచరణ చేపట్టాలని ఆకాంక్షించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ రూరల్: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ ఇందూర్ శాఖ నూతన కార్యవర్గంను శనివారం నగరంలోని గీతా భవన్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధాత్రిక రతన్, ఉపాధ్యక్షుడిగా సుధం సుధాకర్, సెక్రెటరీ దత్తాద్రిగౌడ్, జయింట్ సెక్రెటరీ శ్రీరాంమూర్తి, కోశాధికారి నవతి సతీష్, డిస్టిక్ కమాండెంట్ యేగొండా స్వామి, ఈసీ మెంబర్‌గా నూనె భాస్కర్, గంగాధర్, సుధాకర్, సుబ్రమణ్యం, నారాయణ, స్వామి, హనుమంత్ రావు, నర్సింలు ఎన్నికయ్యారు. అలాగే రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా నుంచి అధ్యక్షుడిగా ధాత్రిక రతన్ కుమార్, సెక్రెటరీగా బట్టి దత్తాద్రి గౌడ్, ఈసీ మెంబర్‌గా గంగాధర్, సుధాకర్ ఎన్నికయ్యారు. నూతనంగా కార్యవర్గ సభ్యులను మాజీ సభ్యులు సన్మానించారు. న్యాయవాది బాల్‌రాజ్, జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు మాయవర్ రాజేశ్వర్, గురుస్వామి ఇంజినీర్ గంగాధర్, జిల్లా గోరక్షక సభ్యులు, విశ్వహిందు పరిషత్ సహకార్యదర్శి ధాత్రిక రమేష్ పాల్గొన్నారు.



నేటి చిత్రం



డ్రెయినేజీని శుభ్రపర్చండి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బోధన్ బస్టాండ్ సమీపంలోని డ్రెయినేజీ అధ్వానంగా మారింది. డ్రెయినేజీని కొన్ని రోజులుగా పారిశుద్య సిబ్బంది శుభ్రపరచకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి, నీటిపారకం నిలిచింది. దీంతో పరిసరాల్లో దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే డ్రెయినేజీని శుభ్ర పరిచేలా చర్యలు తీసుకోవాలి -ఎండీ నసీరుద్దీన్, అహ్మద్‌పుర కాలనీ, నిజామాబాద్

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

నిజామాబాద్ అర్బన్ - 95531 30597 | నిజామాబాద్ రూరల్ - 97053 46541

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం



మిట్టాపల్లిలో భూమిపూజ చేస్తున్న నాయకులు



సర్పంచ్ తండాలో..

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శనివారం మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, స్థానిక నాయకులు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిట్టాపల్లి గ్రామానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి 24 ఇళ్లను మంజూరు చేయగా, 18 మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారన్నారు. మిగిలిన వారు కూడా వీలైనంత త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని సూచించారు. నాయకులు అల్లుల్ల బాల గంగాధర్, వడ్ల గంగాధర్, కిషన్, హబీబ్ ఖాన్, పెద్ద మల్లయ్య, గంగారాం పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండలంలోని సర్పంచ్‌తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రారంభించారు. ఇళ్లను మంజూరు చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు జయరాం, రాంచందర్, నీలా తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలి



సిర్‌పూర్‌లో ప్రభుత్వ బడులపై ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మోపాల్: గ్రామాల్లోని బడీడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని స్థానిక ఉపాధ్యాయులు సూచించారు. మండలంలోని సిర్‌పూర్ గ్రామంలో శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వీడీసీ ప్రతినిధులు, ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకతను తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేశారు. హెచ్‌ఎం నాగమణి, ఉపాధ్యాయులు రాము, శ్రీనివాస్, అనురాధ, వసంత పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలో..

ఇందల్వాయి: ఇందల్వాయి మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బడీడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎంఈవో శ్రీధర్, స్థానిక ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,500	వెండి(కిలో)	1,04,000
22 క్యారెట్స్	90,002	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	18	30	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
జీరకాయ	50	70	దోసకాయ	15	30
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	80	130	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	60
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	80	120	కరివేపాకు	40	60
మెంతికూర	100	140	చామగడ్డ	30	50
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	50	70
పుదీనా	70	100	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	90	మామిడికాయ	30	50

-సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 థగ్‌లైఫ్ -1.25,7.35, 10.40

స్క్రీన్-2 శ్రీశ్రీశ్రీ రాజావారు-10.40, 4.40, 10.35 - భైరవం-1.40, 7.40

స్క్రీన్-3 హౌస్‌ఫుల్-5(హిందీ)-10.30, 1.25, 4.30, 7.35, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 కరాటే కిడ్ లెజెండ్స్-11.00

మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-1.15

భైరవం-4.45, 10.35

భూల్ చుక్ మాఫ్(హిందీ)- 7.55

స్క్రీన్-2 హౌస్‌ఫుల్-5(హిందీ)-9.40, 3.40, 7.10, 10.40

ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-1.10

స్క్రీన్-3 ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-11.30

బద్మాషులు-2.00 ,థగ్‌లైఫ్-4.35, 10.40

పాడేరు 12 మైలు-8.00

స్క్రీన్-4 మిషన్ 007-11.05

హౌస్‌ఫుల్-5జీ(హిందీ)-1.40

శ్రీశ్రీశ్రీ రాజావారు-5.10, 10.45

ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-8.15

లలితామహల్ భైరవం దేవి శ్రీశ్రీశ్రీ రాజావారు

నటరాజ్ హౌస్‌ఫుల్-5(హిందీ) విజయ్ థగ్‌లైఫ్